నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 20 డిసెంబర్ 2025 | 12 పేజీలు


### ముందస్తు అప్రమత్తతతోనే

## నష్టాన్ని నివారించవచ్చు..

### - ఆ దిశగా ముందు జాగ్రత్తలు చేపట్టాలి..

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుక్కవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని (మిగతా 2లో)




### దమ్ముంటే పార్టీ మారిన

## ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- సీఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్.
- ఫిరాయింపు ఎమ్మెల్యేలు గబ్బిలాల్లా వేలాడుతున్నారు.
- పదవుల కోసం ఇంత దిగజారుతారా.
- స్పీకర్ ముంగట పచ్చి అబద్ధాలా?
- కడియం, పోచారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరుపై విమర్శలు.



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నరని చెప్పుకుంటున్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే, నైతికత ఉంటే బీఆర్ఎస్ నుంచి అక్రమంగా చేర్చుకున్న 10 మంది ఎమ్మెల్యేలతో తక్షణమే రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బహిరంగ సవాల్ విసిరారు. అప్పుడు ప్రజలు ఏవైపు ఉన్నారో నిర్ణయిస్తారని, దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని కెటిఆర్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్ల ఆత్మీయ సమావేశంలో (మిగతా 2లో)




## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

### - ధర్మపురి పట్టణానికి మాస్టర్ ప్లాన్ - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పుష్కరాలపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను (మిగతా 2లో)

## భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి



### -ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### - శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో (మిగతా 2లో)



### సమన్వయంతో పని చేసి

## సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించాం

### - కోరుట్ల ఎమ్మెల్యే ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి

### - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అందరి సమన్వయంతో పని చేసి జిల్లాలో సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాలలోని మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలలో 4 అమలు చేసి ఇంకో 2 అమలు చేస్తాం అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు తప్ప అబివృద్ధి చేయలేదు అని విమర్శించారు. 2029 లో కూడా మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పని చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖామంత్రి గా పని చేసిన కొప్పుల ఈశ్వర్ ధర్మపురిలో ఒక్క బిల్డింగు కూడా కట్టలేదు అని విమర్శించారు. ఆలస్యం అయిన నా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తా ఆ తర్వాతే 2029 ఎన్నికల్లో ఓటు అడుగుతా అన్నా రు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు (మిగతా 2లో)

# ముందస్తు అప్రమత్తతతోనే నష్టాన్ని నివారించవచ్చు..

**(మొదటి పేజీ తరువాయి)**

జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను, ఫిరాయింపు ఎమ్మెల్యేల ద్వంద్వ వైఖరిని కేటీఆర్ తనదైన శైలిలో కడిగిపారేశారు.

**- 66 శాతం నిజమైతే.. తేల్చుకుందాం రా!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చడంలో సిద్ధహస్తుడని కేటీఆర్ విమర్శించారు. "నిన్న హైదరాబాద్ ప్రెస్ మీట్లో రేవంత్ రెడ్డి మొదట కాంగ్రెస్ 66 శాతం గెలిచిందని, ఇది ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదమని గొప్పలు చెప్పారు. కానీ, సరిగ్గా ఐదు నిమిషాలకే మాట మార్చి,ఇవి స్థానిక అంశాలపై జరిగిన ఎన్నికలని, ప్రభుత్వానికి సంబంధం లేదని తప్పించుకు న్నారు. ముఖ్యమంత్రి కి నిజంగానే 66 శాతం ప్రజాధరణ ఉంటే, నా సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి సంతలో పశువుల్లా ఎత్తుకెళ్లిన ఆ పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు నిర్వహిస్తే ఎవరి శాతం ఎంతో,ఎవరి బతుకెంతో,ఎవరి సత్తా ఎంతో ప్రజా క్షేత్రంలోనే తేలిపోతుందని కేటీఆర్ గర్జించారు.

**- గడ్డిపోచ లాంటి పదవుల కోసం ఇంత దిగజారుతారా?**

ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై కేటీఆర్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మంత్రులుగా, స్పీకర్లుగా పనిచేసిన కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి వారు కేవలం 'గడ్డిపోచ' లాంటి పదవుల కోసం ఇంతలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. బయట కాంగ్రెస్లో చేరామని మైకుల్లో ప్రగల్భాలు పలికి, రాహుల్ గాంధీ కండువా కప్పారని చెప్పుకున్న ఈ పెద్ద మనుషులు,ఇప్పుడు స్పీకర్ విచారణలో మాత్రం తాము బీఆర్ఎస్లోనే ఉన్నామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. పదవుల కోసం సూరు పట్టుకొని గబ్బిలాల్లా వేలాడుతున్న వీరి బతుకులు పూర్తిగా ఆగమైపోయాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒత్తిడితో స్పీకర్ కూడా ఆధారాలను పక్కన పెట్టి అబద్ధాలు చెప్పాల్సిన దుస్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అటలో అంపైర్ గా ఉండాల్సిన స్పీకర్ కూడా తాము ఇచ్చిన ఆధారాలు పక్కన పెట్టి ముఖ్యమంత్రి చెప్పినట్టు అబద్ధాలు ఆడక తప్పని పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.




**- మోసం చేసిన కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్పారు**

రైతులను, మహిళలను, బీసీలను మోసం చేసినందుకే ఈ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు కర్రు కాల్చి వాత పెట్టారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార యంత్రాంగాన్ని, పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మాత్రం గులాబీ జెండా వైపే నిలిచారని స్పష్టం చేశారు. సిరిసిల్లలో 117 పంచాయతీలకు గాను 80 చోట్ల బీఆర్ఎస్ గెలవడమే దీనికి నిదర్శనం. ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాలు తిరిగినా, బెదిరించినా ప్రజలు మాత్రం కేసీఆర్ నాయక త్వాన్నే కోరుకుంటున్నారు. పల్లెలు బాగుపడా లన్నా, అభివృద్ధి జరగాలన్నా కేసీఆర్ నాయకత్వ మే శరణ్యమని ప్రజలు మరోసారి తేల్చి చెప్పారు" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**- కార్యకర్తలకు భరోసా..**

బెదిరింపులకు, ఫోన్ కాల్స్కు కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "గెలిచిన వారు, ఓడిపోయిన వారు కలిసి పనిచేయాలి. వచ్చే సంవత్సరంలో కొత్తగా సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసుకుంటాం. పాత తరం అనుభవం, కొత్త రక్తం కలిసేలా చాకుల్లాంటి పిల్లలతో కమిటీలు వేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాం" అని ప్రకటించారు. రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో కూడా ఇదే ప్రభంజనం కొనసాగిస్తామని ఆయన పిలుపునిచ్చారు.

# నాయకులు నట్టేట ముంచారు

## - నా అప్పులు ఎలా తీర్చాలి - బిజెపి నాయకుడు వెంకటస్వామి

**సూర్య, హుజురాబాద్**

అండగా ఉంటాం... మీరు రాజకీయంగా ఎదగాలి అంటూ ఎన్నికల ముందు చెప్పి, నిలుచున్న తర్వాత బిజెపి అగ్ర నాయకులే మాట తప్పి నట్టేట ముంచారని నా అప్పులు ఎలా తీర్చాలి అని బిజెపి నాయకుడు పెద్ద పాపయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన సంగెం వెంకటస్వామి అన్నారు. శుక్రవారం ఆయన తన ఆవేదనను సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసి పంచుకున్నారు. తాను 40 సంవత్సరాలుగా బిజెపి అభిమానని , ఎప్పుడు బిజెపికి మాత్రమే ఓటు వేసే వాడినని, కుటుంబ పోషణ కోసం ఎలక్ట్రీషియన్ పనిచేసుకుంటూ జీవిస్తున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆసక్తి కలిగిన వారంతా ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని, వారి గెలుపుకు తాము అన్ని రకాల అండగా ఉంటామని చెప్పిన ఆయన మాటలకు స్ఫూర్తి పొంది పెద్ద పాపయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మండల అధ్యక్షుడు రాముల కుమార్ లు పార్టీ ఆర్థిక సహాయం అందిస్తుందని నమ్మబలకడంతో తాను ఎన్నికల్లో 22 లక్షల రూపాయలు ఖర్చు చేశానని, తనకు ఎంపీ ఈటెల రాజేందర్ సహాయం చేస్తామని చెప్పాడని, ఈ విషయం తెలుసుకున్న వారు ఆ డబ్బులు తీసుకోవద్దని ఈటెల రాజేందర్ ను గ్రామాల్లోకి రానివ్వరాదని తనపై ఒత్తిడి తెచ్చారని అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ గ్రామానికి వస్తామని షెడ్యూల్ ప్రకటించగానే తనపై వారు మరింత ఒత్తిడి తెచ్చి గ్రామానికి ఈటెల వస్తే నీకు సహాయం చేయమని కృష్ణారెడ్డి, రాముల కుమార్ లు అనడంతో తాను ఎంపీ ఈటల రాజేందర్ ను రావద్దన్నానని అన్నారు. గ్రామంలోని బిజెపి నాయకులు ఎవరు తనకు ప్రచారం చేయలేదని



తాను ఈటల వర్గం అనుకొని బండి సంజయ్ వర్గానికి చెందిన వారు ఎవరు కూడా ఎలాంటి ప్రచారం చేయలేద నీ అన్నారు. దీంతో ఎన్నికల్లో తాను గెలవడం కోసం తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని, పార్టీ సహకారం లేకపోవడంతో సర్పంచిగా ఓడిపోయానని వెంకటస్వామి ఆవేదనతో అన్నారు. పార్టీ సహకారం లేక ఆర్థిక సహాయం ఇవ్వక తనలాంటి మధ్యతరగతి కుటుంబీకుని వారు అప్పుల పాలు చేశారని అప్పులు కట్టుకోలేక నేను చనిపోతే బాధ్యులు ఎవరని ఆయన అన్నారు. మీ ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు ఉంటే మాలాంటి చిన్న నాయకులను ఇబ్బందులు పెడుతూ అప్పులపాలు చేయడం ఎంతవరకు సమంజసం అని దీనికి సమాధానం పార్టీ పెద్దలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , డిపివో రఘువరన్, ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, రేవంత్, జిల్లా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శు క్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేసి సర్పంచ్ ఎన్నికలలో ఘన విజయం సాధించాం

**(మొదటి పేజీ తరువాయి)**

పలికారు. గత ప్రభుత్వ హాయంలో కక్ష సాధింపు రాజకీయాలు చేశారని తన పై 17 కేసులు పెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అధికారుల విధుల్లో జోక్యం చేసుకోకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా పాలన కొనసాగిస్తున్నామన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో 101 గ్రామాలకు గాను 94 గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ మద్దతు తోనే గెలుపొందారని,కోరుట్లలో 78 గ్రామాలకు 44 మంది, ధర్మపురిలో 140 గ్రామాలకు 104 గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ మద్దతుతో గెలిచారని, రేవంత్ సర్కార్ కు ప్రజల్లో ఉన్న ఆధరణ ఈ ఫలితాలతో స్పష్టం అవుతుందన్నారు. డి సి సి అధ్యక్షుడు పొలాస నందయ్య మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ కె జగిత్యాల ప్రజలు 2006,2008 ఎన్నికలలో 3 వ స్థానం ఇచ్చారు మీరు ఎంత అని కోరుట్ల ఎమ్మెల్యే ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు

# 21న మోడ్రన్ కబడ్డీ సెలక్షన్స్

**సూర్య, జమ్మికుంట**



ఈనెల 21వ తేది ఆదివారం హుజురాబాద్ లోని హైస్కూల్ గ్రౌండ్ లో ఉదయం 10-00 గంటలకు సీనియర్ మెన్ మోడ్రన్ కబడ్డీ జిల్లా స్థాయి సెలక్షన్ వుంటుందని మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తెలిపారు. ఆసక్తి వున్న క్రీడాకారులు వారి ఆధార్ కార్డు తీసుకొని వచ్చి సెలక్షన్ లో పాల్గొనాలని అన్నారు. 85 కేజీ ల బరువు కంటే ఎక్కువ వున్న వాళ్ళు సెలక్షన్ కు అనర్హులనని తెలిపారు. ఇందులో సెలక్షన్ అయినవారు ఈ నెల 26 నుండి కమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలో పాల్గొంటారని సంపత్ రావు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఆసక్తి వున్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి మాఉనూరి అంజయ్యను 9989984043 సెల్ ను సంప్రదించాలని సూచించారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 20 డిసెంబర్ 2025



# మత్స్యకారులకు ప్రమాద బీమా అందజేత

**- ఇద్దరికి ఐదు లక్షల చొప్పున ధృవీకరణ పత్రాలు పంపిణీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పత్రాలను పలువురికి ధృవీకరణ పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అందజేశారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కూన తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి భార్య కూన లావణ్యకు, అలాగే గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన కుంట రమేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో అతడి తల్లి కుంట మల్లవ్వ బ్యాంక్ ఖాతాల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా కింద రూ. ఐదు లక్షల చొప్పున ఇద్దరికి జమ అయ్యాయి. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గ్రూప్ ప్రమాద బీమా పలువురికి ధృవీకరణ పత్రాలను ఇంచార్జి కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, చింతకింది పోచయ్య, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-3 ఫలితాల్లో సత్తా చాటిన గంభీరావుపేట యువకుడు

**- జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన గుడికాడి నాగరాజ్ యాదవ్**

**సూర్య, గంభీరావుపేట**



ప్రభుత్వం గురువారం విలువరించిన గ్రూప్ 3 ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన యువకుడు సెలెక్ట్ అయ్యాడు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడికాడి వెంకటి-వెంకటలక్ష్మి దంపతుల కుమారుడైన గుడికాడి నాగరాజుకి 2019 సంవత్సరంలో కానిస్టేబుల్ కి ఒక మార్కుతో పోవడం జరిగింది. 2024 సంవత్సరంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు కానీ అందులో డేట్ ఆఫ్ బర్త్ వల్ల ఉద్యోగం రాలేకపోయింది. కూడా గ్రూప్-4 1 మార్కుతో జాబ్ మిస్ అవ్వగా పట్టుదల విడవకుండా చదవడంతో గ్రూప్- 3 జూనియర్ అసిస్టెంట్ జాబ్ సాధించాడు. అటు తల్లిదండ్రులకు పొలం పనులు చేసుకుంటూ, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలు పనిచేసుకుంటూ, రాత్రి పగలు శ్రమించి, పట్టుదలతో చదివానని యువకుడు తెలిపాడు.

## మర్యాదపూర్వకంగా ప్రభుత్వ విప్‌ను కలిసిన నూతన సర్పంచులు

**సూర్య, తంగళ్ళపల్లి**



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులు మోర లక్ష్మీరాజం,గడగోని సాగర్,చిట్యాల దేవేంద్ర వెంకన్న,గుగ్గిళ్ళ లావణ్య నరసయ్య, రెడ్డి మల్ల సంజీవ్,గడ్డం రచన మధుకర్,యాద ఎల్లయ్యలు మర్యాదపూర్వకంగా కలిసారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను అభినందించి శాలువాతో సత్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి, సత్తు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, గుగ్గిల భరత్ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల ఆప్‌పై రైతులకు అవగాహన

**సూర్య, వేములవాడ**



వేములవాడ మండలం పరిధిలోని చంద్రగిరి, మారుపాక, నాంపల్లి, తిప్పాపురం, అయ్యరుపల్లి, శాత్రాజుపల్లి వేములవాడ గ్రామాలలో నూతనంగా వచ్చిన ఎరువుల ఆప్ పై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ యాప్‌ను వ్యవసాయ శాఖ మంత్రి అధికారికంగా ప్రారంభించారు. రైతులు ఇక నుంచి యూరియా కొనుగోలు చేయాలంటే ఈ ఫెర్టిలైజర్ యాప్ ద్వారానే చేయాలని సూచించారు. దీని ద్వారా మండలంతో పాటు జిల్లాలోని అన్ని ఎరువుల కేంద్రాలు అనగా ప్రభుత్వ, ప్రైవేటు దుకాణాల యొక్క పేర్లు, వాటిలో నిలువ ఉన్న స్టాక్ కనబడుతుందని రైతులు అట్టి స్టాక్‌ను బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు ఈ విధంగా బుకింగ్ చేసుకున్న తర్వాత ఇది ఒక రోజు వ్యాలిడిటీ ఉంటుందనీ, అయితే ఈ యాప్ ద్వారా వరికి రెండు బస్తాలు పత్తికి మూడు బస్తాలు, మొక్కజొన్నకు నాలుగు బస్తాలు, ప్రతి ఎకరానికి పరిమితి ఉంటుందనీ అన్నారు రెండు బస్తాల కన్నా ఎక్కువ కావాలి అనుకుంటే ఒకసారి బుకింగ్ చేసుకుంటే మళ్లీ 15 రోజుల తర్వాతనే మళ్లీ బుకింగ్ చేసుకోవాలన్నారు. 5 ఎకరాల లోపు రెండుసార్లు,10 ఎకరాల లోపు మూడుసార్లు, పది ఎకరాల పైన నాలుగు లేదా ఎక్కువసార్లు బుకింగ్ చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి ఇనామిల్, రాజు రైతులు పాల్గొన్నారు.

## యూరియా కోసం యాప్‌ల పేరుతో రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



యూరియా ఇవ్వడం చేతగాకనే కాంగ్రెస్ ప్రభుత్వం యాప్‌లు, ఆన్లైన్ పేరిట రైతుల ఉసురు పోసుకుంటుంది అని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు నాట్లు వేసుకునే సమయంలో పొలాల్లో ఉండాలా? వ్యవసాయ అధికారుల చుట్టూ యాప్‌లు, ఆన్లైన్‌లు అని తిరుగాల అని ఆయన ప్రశ్నించారు. సకాలంలో రైతులకు సరిపడా యూరియా అందించడం చేతగాక ఇలా కాలయాపనకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తక్షణమే ఇలాంటి కార్యక్రమాలను విరమించుకొని రైతులకు సరిపడే యూరియా అందించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## రాజన్న ఆలయ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన శిక్షణ

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సీపీఆర్‌పై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ వసతి గృహం భీమేశ్వర సదన్ పార్కింగ్ ప్రదేశంలో నిర్వహించారు. ఆలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్, హోంగార్డ్ సిబ్బందికి అత్యవసర పరిస్థితు ల్లో సీపీఆర్ ఎలా చేయాలో వైద్యులు ప్రత్యక్షంగా చూపించి, వారితో ప్రాక్టీస్ చేయించారు. ఈ శిక్షణలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సిరిసిల్ల డాక్టర్ నాగరాజన్ చాటపర్తి - ప్రొఫెసర్ (అనస్తీషియా), సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మాతృశ్రీ హాస్పిటల్, వేములవాడ డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ దివ్య, డాక్టర్ రాకేష్, లయన్ క్లబ్ సభ్యుడు చికోటి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ డీఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణారావు, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ పర్యవేక్షించారు. ఆలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. భక్తుల భద్రతకు ప్రథమ చికిత్స, సీపీఆర్ వంటి నైపుణ్యాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## శ్రీకృష్ణ కురుమ యాదవ నూతన కార్యవర్గం

**సూర్య, బోయినపల్లి**



కోరెం గ్రామంలోని శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గిసా రమేష్,ఉపాధ్యక్షులు సంబు ఇలెందర్ కోశాధికారిగా సేవల మధు,గౌరవ అధ్యక్షులుగా సంబు లచ్చయ్యని ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగా మేకల మహేష్, పెద్ది గారి మల్లయ్య కాసర్ల నవీను, భూమల్ల రవి,ఒగ్గు లచ్చయ్యలను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి శ్రీ కృష్ణ కురుమ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బోయినపల్లి నూతన పాలక వర్గాన్ని సన్మానించిన పద్మశాలి సమాజ సేవా సంఘం

**సూర్య, బోయినపల్లి**



ఇటీవల రెండవ సాధారణ ఎన్నికలలో బోయినపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన నల్లమోహన్‌తో పాటు ఉపసర్పంచ్ మెరువుల చందన వార్డు సభ్యులను పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. పద్మశాలి సమాజ సేవా సంఘం అధ్యక్షులు బిల్ల మల్లేశం, ఉపాధ్యక్షులు భీమనాథన్ రమేష్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ అశోక్ గౌడ్ సన్మానించిన కోరెం గౌడ సంఘం

**సూర్య, బోయినపల్లి**



స్తంభంపల్లి సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన బొంగోని అశోక్ గౌడ్‌ని శుక్రవారం బోయినపల్లి మండలం కోరెం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు దక్కించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరెం గౌడ సంఘం అధ్యక్షుడు మల్యాపురం రమేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు బుర్ర లచ్చయ్య, పులి హన్మండ్లు, బత్తిని శ్రీనివాస్, చంద్రగిరి లచ్చయ్య, పరకాల నాగభూషణ్, నేరెళ్ళ అంజయ్య, మల్యాపురం రాజు, నేరెళ్ళ మహేష్, చంద్రగిరి తిరుపతి, బుర్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మర్తనపేట సర్పంచ్‌కు ఘన సన్మానం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మర్తనపేట సర్పంచ్ గ్యాదపాక దీపిక ను మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం సరస్వతి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీపిక దంపతులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత, సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని సర్పంచ్ దీపిక తెలిపారు. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సిఏలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో ఇంత నిర్లక్ష్యమా..?

**- ఉప సర్పంచ్ ఎన్నికల ప్రకటనలో చిత్ర విచిత్రాలు? - ఉప సర్పంచ్‌నే మార్చిన మండల అధికారి,?**

**- ఎన్నికైన అభ్యర్థికి బదులు మరో అభ్యర్థి పేరు ప్రకటించిన అధికారులు?**

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కొందరి అధికారుల నిర్లక్ష్యం ఎన్నికల కమిషన్‌కే మచ్చ తెచ్చేలా ఉంది. వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామానికి సంబంధించి స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులు ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయిన తర్వాత అధికారిక జాబితా తప్పుల తడకగా రూపొందించడంతో గందరగోళం నెలకొంది.మొదటగా ఉండేడ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఉప సర్పంచ్ అభ్యర్థిగా తనను ఎన్నుకోవాలని మొదటి వార్డు అభ్యర్థి గంధం ప్రేమలత అభ్యర్థించగా ఇద్దరూ సభ్యులు ప్రతిపాదించగా, మెజార్టీ వార్డు సభ్యులు మాత్రం నిరాకరించడం తో రెండవ వార్డు సభ్యులు పోతు రవి తనను ఉపసర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరగా మొత్తం 8 వార్డు సభ్యులకి గాను, ఐదు




గురు వార్డు సభ్యులు ఆమోదం తెలపడంతో మెజారిటీ కోరం తో ఎన్నికల అధికారి అనుమతితో సంతకాలు సైతం తీసుకున్న తర్వాత అధికారికంగా ఉప సర్పంచ్‌గా పోతు రవిని ప్రకటించినా స్థానిక ఎండ పల్లి ఎంపిడిఓ కార్యాలయం నుండి అధికారికంగా వెల్లడించిన జాబితాలో మాత్రం గంధం ప్రేమ లతను ఉప సర్పంచ్‌గా ప్రకటించడంతో నూతన పాలక వర్గంతో పాటు గ్రామస్థులు అవాక్కయ్యారు.సున్నిత అంశం అయిన ఎన్నికల నిర్వహణ, ఫలితాల ప్రకటనలో పారదర్శకత,ఖచ్చితత్వం పాటించాల్సిన అధికారులు ఇలా తప్పుడు ప్రకటనలు చేయడం ఏమిటని, తప్పిదం ఎక్కడ జరిగిందో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధింత అధికారులపై చర్యలు తీసుకుని మరో సారి ఇలాంటిని పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**- పోతు రవి**



ఇటీవల జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో పోతు రవి అనే నన్ను ఐదుగురు అభ్యర్థులు బల పరచడంతో ఎన్నిక పత్రం ఇచ్చిన అధికారులు,మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి వెలువడిన జాబితాలో వేరే వారి పేరు నమోదు చేసి జాబిత పత్రాన్ని విడుదల చేయడం, ఆ జాబితా పట్ల నేను అసహనాన్ని గురి కావడం జరిగింది.

## అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ముప్పట్ల సుమలతకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొనీ సుమలత కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు గూడు



కల్పించే మహత్తర కార్యక్రమం ప్రారంభమైంది. అర్హులైన ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇందిరమ్మ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు పొందాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో అర్హులైన వారు ఉన్నట్లయితే వెంటనే అధికారులను సంప్రదించి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణం ఆలస్యమైతే, ఇతర అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇప్పటికే ప్రొసీడింగ్స్ వచ్చిన లబ్ధిదారులంతా త్వరితగతిన పనులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌ని కలిసిన నూతన సర్పంచ్ వార్డు సభ్యులు

**సూర్య మల్యాల**



బూరుగుపల్లి లో మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ తన నివాసంలో మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామ నూతన సర్పంచ్ గాదం అంజయ్య వార్డ్ సభ్యులు నిమ్మ గంగాధర్ శుక్రవారం అయనను కలిశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ నూతన సర్పంచ్ గాదం అంజయ్య వార్డ్ సభ్యులు నిమ్మ గంగాధర్ ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్య క్షులు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రౌతు రవి వర్మ, మాజీ ఉప సర్పంచ్ చీకట్ల అశోక్, యూత్ ప్రెసిడెంట్ భాషా వేణి విష్ణు ముదిరాజ్, ప్రెసిడెంట్ గుర్రం అశోక్, భాషా వేణి భూమయ్య, టిఆర్‌ఎస్ నాయకులు ముదిగంటి కొండా రెడ్డి, కట్కూరి అరుణ్ పాల్గొన్నారు.

## గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య,రాయికల్**



గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాయికల్ మండల కమిటీ జిల్లా అధ్యక్షులు గుర్రం రత్నాకర్, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఎంపికయ్యారు. మండల అధ్యక్షులుగా ముద్దం దశ కుమార్, ఉపాధ్యక్షుడు మేదిని జలంధర్, అమ్ముల శ్యామ్,ప్రధాన కార్యదర్శిగా దారా నరేష్, కోశాధికారి బత్తుల నరసయ్య,మహిళా అధ్యక్షురాలుగా అన్నపు పద్మ,కార్యవర్గ సభ్యులుగా జంపాల పద్మ, లావణ్య, నీరటి అంజలి, సుచిత్ర, నాహేధ భాను, తొగరి రాజేందర్, బైరి సుధీర్, వంకరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## బీర్పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవ సంఘం కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవ సంఘం నూతన కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంది రమేష్, ప్రధాన కార్యదర్శిగా మందపెల్లి రమేష్, కోశాదికారిగా కోదురుపాక పెద్ద సత్తన్న, గౌరవ అధ్యక్షులు రచమల్ల బీమయ్య, ఉపఅధ్యక్షులు గర్శకూర్తి శేఖర్ లను మండలసభ్యులు ఎన్నుకున్నారు.



## ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య పెగడపల్లి**



ప్రజలందరూ ప్రబుత్వ ఆసుపత్రుల వైద్య సేవలకు వినియోగించుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జయపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఉపవైద్యాధికారి జయపాల్ రెడ్డి తనిఖీ చేసి గర్భిణీ మహిళలకు సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలు పది రకాల పరీక్షలు చేయించుకునెలా ఆరోగ్యకార్యకర్తలు చూడాలని,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వైద్యులు, ఆశవర్కర్,ఏఎన్ఎం,సూపర్‌వైసర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియం



త్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరేష్, సిబ్బంది జాల శ్రీకాంత్ రెడ్డి, హెచ్‌సిఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

**- టీపీసిపి రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం టీపిసిపి ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో పెన్షన్ నిబంధనలు-ప్రయోజనాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు,పెండింగ్ బకాయిలపై చర్చించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని,మెరుగైన ఫిట్మెంట్‌తో పీ.ఆర్.సీ.మంజూరు చేయాలన్నారు. వృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి.హన్మంత రెడ్డి,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పి.అశోక్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు, కె.సత్యనారాయణ, ఎమ్.డి యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అరిగెల విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ,దిండిగాల విఠల్,జిల్లా,డివిజన్,వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచి శేఖర్ పటేల్‌కు రైతుల ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రానికి చెందిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావనంది శేఖర్, వార్డు సభ్యులకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువ కప్పి సన్మానించారు.శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు రాకేష్,రాజేష్, రాజశేఖర్,సాయాబు, దేవేందర్, శ్రీకాంత్, అంజయ్య,గంగారెడ్డి, జలంధర్, గంగాధర్, ఉస్సేన్ లను మండల రైతు సంఘం అధ్యక్షుడు రిక్కల సంజీవ్ రెడ్డి అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు గడ్డం భూమరెడ్డీ ఉన్నారు.

## మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన డిఎం అండ్ హెచ్‌ఓ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎ.శ్రీనివాస్ శుక్రవారం జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లని మర్యాదపూర్వకంగా కలిశారు. వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ ఎన్.శ్రీనివాస్, నేషనల్ హెల్త్ మిషన్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్‌లు ఉన్నారు.

## కనిపించిన పెద్దపులి..!

**- రామగుండం సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సతీష్ కుమార్**





**సూర్య-గోదావరిఖని**

సరిగ్గా ఆరు రోజుల క్రితం ఇక్కడి మూసివేసిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోకి చొరబడిన పెద్దపులి శుక్రవారం రామగుండం పట్టడానికి సమీపంలోని మల్యాలపల్లి గ్రామ శివారులో కనిపించింది. మేకలను కాసేందుకు గ్రామ శివారు ప్రాంతంలోకి వెళ్లిన కొమరమ్మ అనే మహిళకు చెట్లపొదుల్లో పెద్దపులి పడుకుని ఉండడాన్ని గమనించింది. వెంటనే ఆ మహిళ పరుగు పరుగున గ్రామంలోకి వచ్చి విషయం గ్రామస్తులకు తెలియజేయడంతో వారు పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు సదరు మహిళ ఎక్కడైతే పులిని చూసిందో ఆ ప్రాంతంలోకి వెళ్లి చూడగా అక్కడ పెద్దపులి పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. వెంటనే స్థానికులను అప్రమత్తం చేసి, పులి సంచరిస్తుందనే విషయాన్ని తెలియజేస్తూ ప్రజలు ఎవరు కూడా ఒంటరిగా బయటికి వెళ్ళవద్దని, రాత్రి సమయాల్లో అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సతీష్ కుమార్ సూచించారు. పులికి సంబంధించిన ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే తమకు గాని పోలీసులకుగాని సమాచారం అందించాలని, పులికి హాని తలపెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పెద్దపులి కదలికలను తెలుసుకునేందుకు 12 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పులి ఎక్కడి నుంచి అయితే వెళ్లే అవకాశం ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి కెమెరాలను అమర్చినట్లు ఆయన తెలిపారు. రామగుండం, కన్నాల రిజర్వ్ ఫారెస్ట్ లోకి పులి వెళ్లే అవకాశం ఉందని, పెద్దపల్లి జిల్లాలో పెద్దపులి నివాసానికి అనుకూలమైన అడవి లేదని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో జిల్లాను దాటి వెళ్లే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేంజ్ ఆఫీసర్ సతీష్ కుమార్ కోరారు.

## పాత లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించండి

**- పబ్లిక్ హియరింగ్‌లో గళమెత్తిన సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**




**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్ సైట్‌లో పేర్కొనిపోయిన భారీ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కోరారు. సెంటినరీ కాలనీ జేఎన్టీయూ కళాశాలలో శుక్రవారం జరిగిన రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ పై జరిగిన పబ్లిక్ హియరింగ్ లో పలు సమస్యలు విన్నవించి కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసారు. లద్నాపూర్ కొత్త ఆర్అండ్ఆర్‌లో మాదిరిగా పాత ఆర్అండ్ఆర్ సైట్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీ ఈ ప్లాట్లలో పర్యటించాలని, సింగరేణి నిధులు డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ట్రస్ట్ నిధులు (డిఎంఎఫ్టి), కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులు, ప్రభుత్వ నిధులు కేటాయించాలని, అంగన్వాడీ స్కూల్, అదనపు తరగతి గదులు నిర్మించాలని, సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఐరన్ పోల్స్ తొలగించాలి, సిమెంట్ స్తంభాలు వేయాలి, విద్యుత్ లైన్లు వేయాలని,ట్రాన్స్ ఫార్మర్లు వేయాలని, మిషన్ భగీరథ త్రాగునీటి పైప్లాన్ వేయాలని, బోర్లు వేయాలి లేదా ఉన్న బోర్లను పునరుద్ధరించాలని, పాత ఆర్అండ్ఆర్ సైట్-కొత్త ఆర్అండ్ఆర్ సైట్లను కలుపాలని, సెంటినరీ కాలనీ సి-2, రాంనగర్, పాత లద్నాపూర్ ఆర్అండ్ఆర్ సైట్, కొత్త లద్నాపూర్ ఆర్అండ్ ఆర్ సైట్ మురికి నీరు, రామగిరిఖిల్లా వరద నీరు అంతా కలుపుకొని భారీ మొత్తంలో రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న కుంటలోకి చేరుతుంది. పొలాలు మునుగుతున్నాయి. పాఠశాలలోకి మురికి నీరు వస్తుంది. రత్నాపూర్ రహదారిలోని బ్రిడ్జి కూలిపోతుంది. ఈ ప్రాంతంలో భారీ డ్రైనేజీ నిర్మించి బ్రిడ్జి నిర్మించాలనీ, లద్నాపూర్ ఆర్అండ్ ఆర్ సైట్లో హరితహారం కింద మొక్కలు నాటాలని, 3 సంవత్సరాలు మెయింటనెన్స్ చేయాలని, రామగిరిఖిల్లాకు వెళ్లే రత్నాపూర్ నుండి ఎస్సీ కాలనీకి ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డును పునరుద్ధరించాలని, రత్నాపూర్ సంజీవనగర్ నుంచి రత్నాపూర్ గ్రామానికి సిసి రోడ్డు వేయాలని, రత్నాపూర్ గ్రామంలో పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ వరకు సిమెంట్ రోడ్డు వేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, సూత్రం నరేష్, సూత్రం శ్రీధర్, బోగే సతీష్, పానుగంటి ప్రశాంత్, ఇజ్జగిరి సంపత్, పీట్ల శేఖర్, టి.రాయమల్లు, అహ్మద్, నామిని మల్లయ్య, దేవసాని రాజయ్య, నాడెం శేఖర్, చెలుకల ఆదిత్య, రేడియం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఉపసర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని పట్టణం రాజగృహాలో కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఎరుకల పల్లవి శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెరపల్లి 6వార్డ్ మెంబర్ ఆకుల సరిత-రమేష్, ఎరుకల లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు మిత్రులు ఘన సన్మానం...


**సూర్య - పెద్దపల్లి రూరల్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని కాపుల పల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన మ్యాదరవేణి మల్లేష్‌ను మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, గుర్రాల సది, సంతోష్, రమేష్, సంపత్, కృష్ణ, శ్రీను, చిరంజీవి తదితరులున్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసిన తొలగని ముసుగులు


**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన శిలాఫలకాల ముసుగు తొలగడం లేదు. ఈ నెల 17వ తేదీతో మూడు విడతల పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. కానీ ఇప్పటివరకు ఎన్నికల సమయంలో వేసిన ముసుగు తొలగించడం లేదు. పెద్దపల్లి జిల్లా డీపీవో వీరబుచ్చ య్య స్పందించి అన్ని గ్రామాల్లో శిలాఫలకాలకు అంటించిన ముసుగులు తొలగించాలని స్థానిక సర్పంచ్‌లు కోరుతున్నారు.

## ఆయన నేత్రాలు సజీవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ నివాసి చందుపట్ల ఓదెలు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి సజీవంగా నిలిపారు. మరణించిన బాధలో ఉండి కూడా సమాజ హితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యలను ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం నివాసి చందు పట్ల ఓదెలు అనారోగ్యంతో మరణించగా, సదాశయ ఫౌండేషన్ సభ్యులు గోలి శ్రీకాంత్ నేత్రదానంపై అవగాహన కల్పించగా నేత్రదానానికి ఆ కుటుంబం ఒప్పుకోవడంతో ఎల్‌విపి టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారులు లక్ష్మి నారాయణ, మొగిలి, రాయమల్లు కూతుర్లు మల్లీశ్వరి, వరలక్ష్మిలకు, కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి,



ప్రచార కార్యదర్శి వాసు,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, క్యాతం మల్లేశం, భీమనపల్లి పృథ్వీరాజ్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగారా శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా బాధితురాలికి మూడు లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు జడ్జి కే. స్వప్న రాణి శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2024 సంవత్సరంలో ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన బొడిగ రాజయ్య(69) అదే గ్రామానికి చెందిన బాలికను బెదిరించి బలవంతానికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు కటుంబ సభ్యులు ధర్మారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఏ.అశ్విని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ చేపట్టిన విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. వాదనలు విన్న జడ్జి నేరస్తుడు నేరం చేసినట్లు రుజువు కావడంతో ఏడేళ్లు కఠిన కారాగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా మూడు లక్షల నష్టపరిహారం విధిస్తూ తీర్పును వెల్లడించారు. నేరస్తునికి శిక్ష పడేందుకు అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ లు కీలక పాత్ర పోషించారు. నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## జిల్లా పంచాయతీ అధికారికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో రెండవ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్యను ఎంపివోలు, కార్యదర్శులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.

## జూలపల్లి సర్పంచ్‌కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



జూలపల్లి గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన పోల్ దాసరి వనిత-సాయికుమార్‌లను ఏఎన్ఎంలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెటిల్డా, ఆశా కార్యకర్తలు, రాజేశ్వరి, స్వప్న,లావణ్య, రమాదేవి శాలువతో సన్మానించడం జరిగింది.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

## - 4,000 జరిమానా - కీలక తీర్పును వెలువరించిన జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి
## - నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

భార్యపై అనుమానంతో ఆమెని శారీరకంగా మానసికంగా వేధించి హత్య చేసిన జగదీష్ అనే నిందితునికి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి జీవిత ఖైదు శిక్షతో పాటు నాలుగు వేల రూపాయల, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని బొల్లం రాజేశ్వరి అనే మహిళ స్టంభంపల్లి గ్రామానికి చెందిన బొల్లం జగదీష్ను 2016 సంవత్సరంలో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, బొల్లం జగదీష్ గత కొంతకాలంగా మద్యం వ్యసనానికి బానిసై ఎటువంటి పని చేయకుండా తిరుగుతూ, కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడంతో పాటు భార్యపై అనవసర అనుమానాలు పెంచుకుంటూ మానసికంగా,



శారీరకంగా వేధింపులకు గురిచేశాడని విచారణలో తేలింది. ఈ విషయంలో బాధితురాలి కుటుంబ సభ్యులు గతంలో పలు మార్లు జగదీష్కు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో 2023 మార్చి మూడో తేదీన బొల్లం జగదీష్ తన భార్య రాజేశ్వరిపై పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేయడం జరిగింది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్, రమణమూర్తి లు కేసును దర్యాప్తు చేసి నిందితుడు జగదీష్ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. శుక్రవారం ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి నిందితుడు బొల్లం జగదీష్పై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు, 4,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పీపీగా మల్లికార్జున్, దర్యాప్తు అధికారులుగా ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్, రమణమూర్తి, CMS ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ M.కిరణ్ కుమార, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్లు కోర్టుకు కీలకమైన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# అంబరాన్ని అంటిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ 'ఇమ్మెన్స్' వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో 'ఇమ్మెన్స్' పేరుతో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ పమేలా సత్పతి, ఐఏఎస్ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే నైతిక విలువలను అలవర్చుకోవాలని, చదువులో విజయం సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ లక్ష్య సాధన వైపు సాగాలని, తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని ఆమె అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వడం అభి నందనీయమని, సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పరీక్షలు, క్రీడ ల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కోరపల్లి సర్పంచ్ ఎన్నికల్లో అవకతవకలు..?

## - కలెక్టర్ను ఆశ్రయించిన స్వతంత్ర అభ్యర్థి

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని స్వతంత్ర అభ్యర్థి పల్లె రవి కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కోరపల్లి గ్రామం నుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని, తన ఎన్నికల గుర్తు ఫుట్ బాల్ అని రవి కుమార్ గౌడ్ తెలిపారు. అయితే ఎన్నికల నిర్వహణలో నిబంధనలను బేఖాతరు చేస్తూ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. కోరపల్లి గ్రామానికి ప్రిసైడింగ్ అధికారిగా నియమితుడైన అలుగువెల్లి జగన్ సారోత్తం రెడ్డి ఎన్నికల నిబంధనలను పాటించలేదని, ఎంఈఓ సహకారంతో కొందరు అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గెలిచిన అభ్యర్థి ఇంటి పక్కనే తన నివాసం ఉండటంతో వ్యక్తిగత పరిచయాల ఆధారంగా పక్షపాతం చూపినట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్-2, 5వ వార్డు పరిధిలో తప్పుడు ఓటింగ్ జరిగిందని, కౌంటింగ్ సమయంలో కూడా ఒక నిర్దిష్ట గుర్తు ఉన్న అభ్యర్థికి అనుకూలంగా సహకరించినట్లు ఆరోపించారు. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజ్ ఉన్నప్పటికి వాటిని పరిశీలించేందుకు అధికారులు నిరాకరించారని, తనకు వచ్చిన ఓట్ల వివరాలను చూపించడానికి కూడా అంగీకరించలేదని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ను రవి కుమార్ గౌడ్ కోరారు.

# ఆలయాల్లో ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత



ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సుహాసినిలు లలితా సహస్రనామ పారాయణం, మణి ద్విప వర్ణన చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేశారు. చెల్లం స్వరూప అమ్మవారి ఆలయంలో ఉన్న మరకత శ్రీచక్రానికి కుంకుమ పూజ భక్తి శ్రద్దల తో చేశారు. అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, ఎన్నం కిషన్ రెడ్డి, మార రాజేశం, గంగాధర్, మహేం దర్, పాంపట్టి సులో చన, ఉటూరి కళ్యా ణి, హరిత, ఉటూరి అర్చన, రంగ స్వప్న, వనజ, గోపతి స్వప్న, లత, మానస, వోడనాలా లత, సుజాత, స్వాతి, స్రవంతి, రుచిత, నీరజ, సన్నిహిత, సుజాత, హర్షిని, త్రివేణి, వాణి, ఉషారాని, అర్చకులు శ్రీహరి, అజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సుడాచైర్మన్కు వినతిపత్రం అందించిన నూతన సర్పంచ్

**సూర్య గన్నేరువరం**



సుడా చైర్మన్ గౌరవ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని గుండపల్లి ఎక్స్ రోడ్డు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ చింతల ఉమా రాణి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ వంగల జ్యోతి సత్యనారాయణ రెడ్డి, గ్రామ వార్డ్ సబ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ సమస్యల గురించి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి సానుకులంగా స్పందించినారు. ధీనిలో ప్రధానంగా త్రాగు నీరు, వీధి ధీపాల గుర్చి చర్చించడం జరిగింది.

# నూతన సర్పంచ్కు సన్మానం

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్గా రెండోసారి ఎన్నికైన మన కెమెరా ఆర్ట్ క్లబ్ మాజీ అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మకి క్లబ్ సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని మరోసారి ఈ బాధ్యతను స్వీకరించిన ఆయన గ్రామాభివృద్ధికి మరింత అంకితభావంతో సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అజయ్ వర్మ నాయకత్వంలో గునుకుల కొండాపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కెమెరా ఆర్ట్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం వాసు, అశోక్, వేణు, కౌశిక్, విజయ్ రతన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకి కుమార్ తదితరులు పాల్గొని అజయ్ వర్మను ఘనంగా సన్మానించారు.

# హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన కమలాకర్


**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో బత్తిని కమలాకర్ జన్మదిన సందర్భంగా భాగంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కట్ట బాగ్య లింగయ్య గోగిరి తిరుపతి రెడ్డి, ముదాం కమలాకర్, చేపూరి మహిపాల్, వంచ వీరారెడ్డి, పిట్టల మల్లేశం, దయ్యాల రాయమల్లుతో కలిసి మున్నూరుకాపు సంఘం ఆవరణలో మొక్క నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరుకుంటున్న నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన కమలాకర్.

# పివి విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



సంస్కరణల ఆద్యుడు, భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహా రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్లో పివి సేవా సమితి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 తేది ఆదివారం పివి విగ్రహాన్ని ఆయన కుమారుడు పివి ప్రభాకర్ రావు ఆవిష్కరించనున్నారని పివి సేవా సమితి అధ్యక్షుడు తూముల వెంకటరెడ్డి అలయన్స్ క్లబ్ అధ్యక్షులు బత్తుల మనోజ్ కుమార్లు అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కోసం అనేక మంది దాతలు ఆర్థిక సహాయం అందించారని, వారికి విగ్రహావిష్కరణ అనంతరం హుజురాబాద్ క్లబ్లో జరిగే సమావేశంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, చందుపట్ల జనార్ధన్, తూముల మాధవ రావు, సీడ్స్ సంపత్ రావు, సందేల వెంకన్న, పసుల స్వామి, మాజీ సర్పంచ్ పి. సుధాకర్, చిలకమారి శ్రీనివాస్, బండారి సదానందం, కే. సుభాష్, వెంగళ రావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్‌కు ముందువరుస స్థానం

**- జిల్లా కలెక్టర్‌కు టీఎన్జీవో, టీజీవోల కృతజ్ఞతలు**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్ధవంతంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి టీఎన్జీవోల, టీజీవోల సంఘంల తరపున పుష్ప గుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందు వరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు.ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గెలిచినా, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- తిమ్మాపూర్ బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన వారైనా, ఓడిపోయిన వారైనా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల బీజేపీ మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లిలో సమీక్ష నిర్వహించారు.రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌గా పిస్క సౌజన్య కిషోర్, ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్, గుంటుక లత, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, గొల్లపల్లి వార్డు సభ్యులు మారం శివాణి, పోరండ్ల వార్డు సభ్యులు నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, మల్లాపూర్ వార్డు సభ్యులు తాళ్లపల్లి నందకిశోర్, గొల్లన అనిల్, బాలయ్యపల్లి వార్డు సభ్యులు జాడి రాజు లకు మండల పార్టీ పక్షాన శాలువాలతో సన్మానం చేసారు.ఓటమిపాలైన వారి కష్ట సుఖాలు తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కలిపించినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. ప్రతీ గ్రామంలోని బూత్‌ల వారిగా పార్టీని పటిష్టం చేసుకొని ఓటును పొందాలని అన్నారు. ప్రతీ గ్రామంలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్నవేనని వాటిని అత్యధికంగా తీసుకురావడానికి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు వేల్పుల రవీందర్,కొయ్యడ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య, రామిడి మహేందర్ రెడ్డి, తక్కిటి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 20వ తేది శనివారం హుజురాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా హుజురాబాద్ పట్టణం మొత్తం ఉండదని ఆయన అన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## వర్షపు నీరు కాదు... భగీరథ లీకేజీ బురద...

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అహల్య నగర్‌లో రోడ్ నెంబర్ 4లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో రోడ్ అంతా బురదమైంది. మిషన్ భగీరథ పైప్ లైన్ గత వారం రోజుల క్రితం లీక్ అయి నీరు వృధాగా పోతుంది. సంబంధిత అధికారులకు తెలియజేసిన... వారు స్పందించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారుల నుండి స్పందన రాకపో తే ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కాలనీవాసులు అంటున్నారు

## చొప్పదండిలో 20న మండల్ లెవెల్ మాథ్స్ టాలెంట్ టెస్ట్

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి మండల కేంద్రంలోని ఎంఆర్సి భవనంలో మండల్ లెవెల్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ఈ నెల 20 శనివారం నిర్వహిస్తున్నట్లు ఎం ఈ ఓ మోహన్,టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు రాజమౌళి తెలిపారు.జడ్పి, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థులు ప్రతి పాఠశాల నుంచి మీడియం వారీగా 3 గురు 10 వ తరగతి విద్యార్థులు హాజరయ్యేలా గణిత ఉపాధ్యాయులు చూడాలని కోరారు. ఎగ్జామ్ 2pm to 3pm ఉంటుందని వారు తెలిపారు.

## మెట్‌పల్లిలో భూ వివాదం

**- కేసు నమోదు... - ట్రాక్టర్ సీజ్**

**సూర్య, శంకరపట్నం**




శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం భూ వివాదానికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. మెట్‌పల్లి గ్రామానికి చెందిన భాకారపు కనకయ్యకు సంబంధించిన వ్యవసాయ భూమిలోకి అదే గ్రామానికి చెందిన భాకారపు పరుశరాములు అక్రమంగా ప్రవేశించిన ఘటన చోటుచేసుకుంది. ఫిర్యాదు మేరకు పరుశరాములు ట్రాక్టర్ సహాయంతో భూమి గెట్టును ధ్వంసం చేసి నష్టం కలిగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నష్టం కలిగించడానికి ఉపయోగించిన ట్రాక్టర్ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. భూ సరిహద్దులు, గెట్లు, దారులు తదితర అంశాలపై వివాదాలు ఉన్నట్లయితే చట్టపరంగా పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఆవేశపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు రైతులు, ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవడమే శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మసీద్ కమిటి

**సూర్య, వీణవంక**



వీణవంక మజీద్ కమిటి తరపున శుక్రవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దాసరపు సరోజన-రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి మహేష్, పాలకవర్గ సభ్యులను ముస్లిం కుల పెద్దలు, ముస్లిం సోదరులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుల పెద్ద మనుషులు, పాలకవర్గం పాల్గొన్నారు.

## భరతనాట్యంలో "ప్రతిభ" చాటుతున్న "అద్విత"

**సూర్య రామడుగు**




ఆ చిన్నారి బుడత కూచిపూడి భరతనాట్యం వేదికపై అనర్గళంగా నాట్యం చేసి పలువురిని ఆకర్షిస్తుంది. వివరాలలోకి వెళితే రామడుగు మండలం షానగర్ గ్రామానికి చెందిన దేశెట్టి రమేష్ స్రవంతిల కూతురు అద్విత కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పాఠశాలలో రెండవ తరగతి విద్యనభ్యసిస్తుంది. కాగా ఈ చిన్నారి కూచిపూడి భరతనాట్యం నేర్చుకుని తన నాట్యంతో పలువురిని ఆకర్షిస్తుంది. భరత వేదముగా... నిరత నాట్యముగా కదిలిన పదముగా ఈశా... అంటూ తన భరతనాట్యముతో ప్రతిభను చాటి పలువురిని ఆకర్షిస్తుంది. పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలో తన నాట్యంతో పలువురిని మంత్రముగ్ధుల్ని చేసింది. మరి ఇంత చిన్న వయసులో చిన్నారి కూచిపూడిభరతనాట్యం చేసి తన ప్రతిభను చాటుతుందంటే ఇలాంటి చిన్నారులను మనము అభినందించాల్సిందే.

## కార్పొరేషన్ బరిలో సుధాకర్ పటేల్

**- 24వ డివిజన్ నుంచి పోటీకి సన్నద్ధం**

**సూర్య కరీంనగర్**



రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 24వ డివిజన్ (పాత 40వ డివిజన్) నుంచి సుధాకర్ పటేల్ పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.హిందుత్వవాదిగా డివిజన్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన, గత రెండు సంవత్సరాలుగా నిత్యం డివిజన్ పరిధిలోనే ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు.గత పాలకులు ఎన్నికల్లో గెలిచిన తర్వాత డివిజన్‌ను విస్మరించారని, రోడ్లు, డ్రైనేజీలు వర్షాకాలంలో దెబ్బతిని అధ్వానంగా మారినా పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే ఎండాకాలంలో తాగునీటి సమస్య, వీధి దీపాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.రాబోయే ఎన్ని కల్లో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు, సహకారంతో కేంద్ర నిధులను సద్వి నియోగం చేసి డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సుధాకర్ పటేల్ హామీ ఇచ్చారు. యువకుడిగా తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇవ్వాలని కోరుతూ, కరీంనగర్ పట్టణంలో తమ డివిజన్‌ను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అంకితభావంతో పనిచేస్తానని సవినయంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 42% బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్**

**సూర్య కరీంనగర్**



బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడకపోవడం దురదృష్టకరమని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి చట్టబద్ధత కల్పించిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ రాంనగర్‌లోని బీసీ కార్యాలయంలో బీసీ యువజన సంఘం అధ్యక్షులు మదాసు సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడిచినా అమలు చేయకపోవడం నమ్మకద్రోహమన్నారు. అసెంబ్లీలో ఇప్పటికే అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. జీఓలు మారుస్తూ ఎన్నికలు నిర్వహించాలనే ప్రయత్నం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంతెన కిరణ్, మంద వెంకన్న, జిల్లా కార్యదర్శి దుంపట మురళీ, ప్రచార కార్యదర్శులు గుడిసెల రమేష్ గౌడ్, వంగల రవి గోపాల్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరకొండ దీపక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి కుసుంబ ఆదర్శతో పాటు సాయితేజ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క విద్యార్థి దంత సమస్యలతో బాధపడొద్దు..

## - విద్యార్థులందరికీ దంత పరీక్షలు పక్కాగా నిర్వహించండి.. - అవసరమైన వారికి చికిత్స అందించండి..
## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - కరీంనగర్ ప్రధాన ఆస్పత్రిలో దంత వైద్య చికిత్స తీరు పరిశీలన..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి దంత సమస్యలతో బాధపడకుండా చూడాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి విద్యార్థులందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంకమ్మ తోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యులు దంత వైద్య చికిత్స నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నుంచి వైద్య చికిత్స తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దంత వైద్యులు చేస్తున్న పరీక్షలను పర్యవేక్షించి విద్యార్థులతోనూ మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తున్న దంత వైద్య సేవలను విద్యార్థులు



వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దంత వైద్యులు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు వైద్యుల బృందం 12 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నామని, ఇందులో దంత సమస్యలతో బాధపడుతున్న వారిని 1500 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మొదటి విడత క్యాంపులను పూర్తిచేయాలని ఆదేశించారు. జనవరి ఫస్ట్ నుంచి రెండో విడత పరీక్షల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాలను వైద్యులు నిర్వహిస్తున్నారని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. దంత వైద్య పరీక్షలను పకడ్బంధిగా నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఆర్ఎంవో నవీనా వైద్యులు రవి ప్రవీణ్, రణధీర్, ప్రవీణ్, రాజిరెడ్డి, మంగ, శరత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం ఎవరి అత్త సొమ్ము కాదు

## - రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు - సిరిసిల్ల గడ్డపై ఎగిరిన గులాబీ జెండా
## - నూతనంగా ఎన్నికైన సర్పంచులను అభినందించిన కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సర్పంచులకు నిధులు కేటాయించకుండా ఉండేందుకు ప్రజాధనం ఎవరి అత్త సొమ్ము కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల 'ఆత్మీయ సమ్మేళనం'లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులను అభినందించడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సమరశంఖం పూరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అధికార పార్టీ దౌర్జన్యాలను ఎదుర్కొని సిరిసిల్ల నియోజకవర్గంలోని 117 గ్రామ పంచాయతీలకు గాను 80 చోట్ల బీఆర్ఎస్ మద్దతుదారులు అఖండ విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాలు తిరిగినా, ప్రలోభాలకు గురిచేసినా క్షేత్రస్థాయిలో ప్రజలు



కేసీఆర్ గారి నాయకత్వం వైపే మొగ్గు చూపారని ఆయన వివరించారు. ముఖ్యంగా గంభీరావుపేట వంటి మండలాల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోవడం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సర్పంచులను బెదిరించడంపై స్పందిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్ము అని, అది ఎవరి అత్త సొమ్ము కాదని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధులను ఆపే అధికారం ఏ ఎమ్మెల్యేకు గానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ లేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వం, నిధులు ఆపేస్తాం అని చిల్లర మాటలు మాట్లాడే వారిని ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల మధ్య ఉన్న చిన్నపాటి విభేదాలను పక్కన పెట్టి, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ ప్రతిష్ట కోసం కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 117 పంచాయతీల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలను క్లస్టర్ల వారీగా సమీక్షించుకొని గెలుపు దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నాయకులకు సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు సంక్రాంతి తర్వాత వారి హక్కులు, బాధ్యతలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేస్తామని, పార్టీ వారికి కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకులు మరియు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా,



విజయవంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు%-%2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందర్భంగా, కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జెడ్ పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ అదనపు కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు మదన్ మోహన్, రేవంత్, కలెక్టరేట్ ఏవో హాకీం, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాభిప్రాయ సేకరణకు సహకరించారు...

# సమస్యలు పరిష్కరించబడతాయి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారంపేట, రామయ్యపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర్ణంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డీపీఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పని చేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీకి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్. డి.ఓ. సురేష్, జీఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వర రావు(ఏపిఏ), బండి వెంకటయ్య(ఆర్జీ-2), ఈఈ పొల్యూషన్ బోర్డు భిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుపై ఇష్టం లేక పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

### - వీణవంక మండలంలో విషాదం


**సూర్య, వీణవంక**




చదువు పై విముఖతతో మనస్తాపానికి గురైన ఓ పదో తరగతి విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు రామచంద్ర (14) వీణవంక లోని కేరళ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. రామచంద్రకు చదువు పై పెద్దగా ఆసక్తి లేకపోవడంతో తరచూ స్కూల్కు వెళ్లేవాడు కాదు. ఈ విషయంలో తండ్రి భాస్కర్ కుమారుడిని చదువుకోవాలని మందలించేవాడు. గత నెల (నవంబర్) 19వ తేదిన రామచంద్రను అతని అన్న పూర్ణచంద్ర స్కూల్ వద్ద దించి వెళ్లారు. కాసేపటికే రామచంద్ర వాంతులు చేసుకోవడంతో తండ్రికి సమాచారం అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని జమ్మికుంటలోని దీక్షిత ఆసుపత్రికి, ఆ పై కరీంనగర్లోని ఆర్.జి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని యశోద ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. కోలుకున్నాక డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన రామచంద్ర, మళ్లీ అస్వస్థతకు గురవడంతో కరీంనగర్ ఆర్.జి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందాడు. చదువు ఇష్టం లేక తన కుమారుడు స్వయంగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, ఎవరి పై అనుమానం లేదని తండ్రి భాస్కర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వీణవంక ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎన్నికైన నిర్విఘ్న

**సూర్య, తిమ్మాపూర్**



స్థానిక ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ లో పదవ తరగతి చదువుతున్న నిర్విఘ్న రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బన్సీలాల్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినికి, స్థానిక పిడి నీ జిల్లా సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి తిమ్మాపూర్ విద్యాధికారి శ్రీనివాస్, స్థానిక ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పరంకుశం శ్రీనివాస్ ,తిరుపతి రెడ్డిలు అభినందించారు.

# రామగుండం కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణ సక్సెస్

**-అందరి నినాదం ఒక్కటే... ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి చేయండి**

**-భూనిర్వాస్థితుల సమస్యలు పరిష్కరించండి హియరింగ్ లో ప్రభావిత గ్రామాలైన - మా నిధులు మాకే కేటాయించండి**



**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటెనరీ కాలనీ జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రామగుండం కోల్ మైన్ "ప్రజాభిప్రాయ సేకరణ"నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన కాలుష్య నియంత్రణ ఈఈ బిక్షపతి, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ పబ్లిక్ హియరింగ్ సక్సెస్ అయింది. రామగుండం కోల్ మైన్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఐదు గనులు, ఓసీపీ-1,2, అడ్రియాల, వకిల్ పల్లె, మూతపడ్డ పదవ గనికి ఒకే బౌండరీ ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్ట్ విస్తీర్ణం 4326 హెక్టర్లు కాగా ప్రతి యేటా 210 లక్షల టన్నుల బొగ్గు తీయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. 42 ఏళ్ళు అండర్ గ్రౌండ్ లకు,24 ఏళ్ళు ఓసీపీయాలకు అనుమతుల కోసం ఈ పబ్లిక్ హియరింగ్ నిర్వహించారని చెప్పవచ్చు, ఇక పబ్లిక్ హియరింగ్ లో ప్రభావిత గ్రామాలైన పన్నూర్, రత్నపూర్, నాగేపల్లి, లద్నాపూర్, జూలపల్లి, ములకలపల్లి, వకీల్ పల్లె, బుధవారంపేట, రామయ్యపల్లె గ్రామాల భూనిర్వాసితులు ప్రభావిత గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పబ్లిక్ హియరింగ్ కు పూర్తి స్థాయిలో మద్దతునిస్తున్నామని, కాని మా గ్రామాలభివృద్ధికి డిఎంఎఫ్ టి, సిఎస్ఆర్, సింగరేణి నిధులు భారీగా కేటాయించాలని, నిరుద్యోగ సమస్య తీర్చాలని పలువురు వక్తలు కోరారు. ముఖ్యంగా రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్ సైట్ లో భారీగా పేర్కొనిపోయిన సమస్యలు తీర్చాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీ రావు కోరారు. గ్రామాల్లో పేర్కొనిపోయిన సమస్యలు, సోలార్ తో ఇబ్బందులు ఇతరత్ర సమస్యలు తీర్చాలని సర్పంచ్ లు వనం రాంచందర్ రావు, పల్లె ప్రతిమపివీరావు, చిందం మహేష్, పెయ్యాల సంధ్యసురేష్, కొండవేన దివ్యసుధాకర్, పోలుదాసరి వనితసాయికుమార్, రేండ్ల శారదకుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు తోట చంద్రయ్య, కాటం సత్యం, వైనాల రాజు, శశిభూషణ్ కాచే, గడ్డం తిరుపతి, ఆరేల్లి కొమురయ్య, బొల్లపల్లి శంకర్, బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యం, రోడ్డ శ్రీనివాస్, కాపురబోయిన భాస్కర్, శంకేశి రవీందర్, బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్, కొండు లక్ష్మణ్, ఏఐటియుసి నాయకులు జూపాక రాంచందర్, ఏంఆర్ సి రెడ్డి, డిటిరావు, ఇప్పాగంగాధర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, నాగెల్లి సాంబయ్య, సామాజిక వేత్త నూనె రాజేశం కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, తహసీల్దార్ పర్నంది సుమన్, జీఎంలు కొలిపాక నాగేశ్వరరావు (అడ్రియాల), సైదులు(ఎన్విరోల్మెంట్), దొనకొండ లలిత్ కుమార్(ఆర్జీ-1), బండి వెంకటయ్య(ఆర్జీ-2), చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పసుల బాలరాజ్, మంథని సిఐ బి.రాజు, గోదావరిఖని టు టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, ఎస్ఐ టి.శ్రీనివాస్, ఎస్ఓటు జిఎం మొలంగూర్ రామ్మోహన్, ఏజీఎం, డీజీఎంలు పల్లెర్ల నాగేశ్వరరావు(సివిల్), పార్థరెడ్డి రాజిరెడ్డి ( ఎన్విరాన్మెంట్), బీటీ మురళీకృష్ణ (ఐఈడీ), సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దిన్, బి.సుదర్శనం (పర్సనల్), కనవేన ఐలయ్య, ఆకుల శ్యామల (ఎస్టేట్), వడ్లకొండ సునీల్ ప్రసాద్ (పర్సనల్), తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.యు.పి.పి.జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా స్వామి యాదవ్

**సూర్య,రాయికల్**



రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శానమోని నర్సిములు,రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి సత్తిరాజు శశికుమార్ యాదవ్ లు తెలిపారు.జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అల్లకట్టు సత్యనారాయణ,(ఉన్నత పాఠశాల డబ్బా ఇబ్రాహీం పట్నం),జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల స్వామి యాదవ్,(రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ హిందీ), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రాజేంద్రప్రసాద్ (బాలుర ఉన్నత పాఠశాల మెట్ పల్లి)లను నియమించినట్లు పేర్కొన్నారు.భాషా పండితులు, స్కూల్ అసిస్టెం ట్ (భాషలు) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,భాషల అభివృద్ధే లక్ష్యం గా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల వరకు పూర్తి బాధ్యతలతో సంఘ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినట్లు, జగిత్యా ల జిల్లా శాఖను బలోపేతం చేయడానికి అన్ని భాషల ఉపాధ్యాయు లను సంఘ సభ్యులుగా చేర్చుకొని ఆరు నెలలలో సంఘాన్ని విస్తరించాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కీలక బాధ్యతలు చేపట్టిన అధికారులకు ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గా ఉన్న డాక్టర్ ఆకుల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా, వేముల శ్రవణ్ కుమార్ తెలంగాణ పే అండ్ అకౌంట్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఎస్ కె ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం వారిని ఘనంగా సన్మానించారు. ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో జగిత్యాల జిల్లా ఫస్ట్ అడిషనల్ శేషన్ జడ్జి సోగాల నారాయణ చేతుల మీదుగా పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం మిత్రులందరు సన్మాన గ్రహీతల్ని ఆత్మీయ ఆలింగనం చేసుకొని అభినందిస్తూ వారు మరింత ఉన్నత స్థాయిని అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ సురేష్, ఉపాధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఎర్ర నర్సయ్య, ములాసపు రాజన్న, అత్తినేని శంకర్, పాత్రికేయులు పురుషోత్తం రెడ్డి, కుసుంబ శ్రీనివాస్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి ఆధ్వర్యంలో మాత రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సంస్థకు చెందిన వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ మహర్షి ఆధ్వర్యంలో ఇక్కడి ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కేవలం రోగి యొక్క నాడి చూసి అతనికి ఉన్న జబ్బును నిర్ధారించడంలో విశ్వనాథ్ మహర్షి సిద్ధహస్తులు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి నాడి పరీక్ష నిర్వహించి వారికి ఉన్న సమస్యలు తెలుసుకుని ఆ జబ్బులు తగ్గేట్టుగా మందులను తక్కువ ధరలకు అందించడం కనిపించని. చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని డాక్టర్ విశ్వనాథ్ మహర్షి తెలిపారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని, మూడు నెలలు క్రమం తప్పకుండా వాడితే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం సహకారంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆయుర్వేద మందులు దీర్ఘకాలిక రోగాలను ఏటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేస్తాయని వాస్తవ విషయాన్ని తెలుసుకోవాలని కోరారు.

## క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

**సూర్య - కథలాపూర్**

చండీఘడ్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఆట్య - పాట్య పోటీలలో తెలంగాణా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన గంబీర్ పూర్ విద్యార్థులను జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు మ్యకల వర్షిత్, మెట్టు గీతాంజలి లను ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పిజీకల్ డైరక్టర్ వసాల రాజు ,జగిత్యాల జిల్లా ఆ ట్య - పాట్య అధ్యక్షుడు నవీన్ కుమార్,కార్యదర్శి కొక్కుల రాజేష్, గౌటి రవీందర్ లు అభినందనలు తెలిపి ప్రశంస పత్రం అందజేశారు.



## జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా సంకోజి వెంకట రమణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా నాలుగో సారి ఏకగ్రీవంగా సంకోజి వెంకట రమణ ను ఎన్నుకున్నారు. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో అందరి సభ్యుల ఏకగ్రీవ తీర్మాణంతో రమణ ను ఎన్నుకోవడం జరిగిందని అతని నిస్వార్థ సేవకు ఇది నిదర్శనమని జిల్లా అధ్యక్షుడు టివి. సత్యం తెలిపారు. జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టి. వి.సత్యం పట్టణ మాజీ అధ్యక్షులు నిరంజనచారి, పడకండి ఆనందం, గాజోజు శ్యాంసుందర్, కుంబోజు నారాయణ, పెగడపల్లి శ్రీను, రంబోజు నారాయణ,, పడకండి నరహరి, కోరుగంటి రాము, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాజోజు రాధా, సంకోజు లక్ష్మి, పెద్ద ఎత్తున మహిళా సభ్యులు హాజరైనారు

## క్యాన్సర్ పై అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



త్రినిటీ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మండలం లోని పెద్దకాలవల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. మమత క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ క్యాన్సర్ అనే వ్యాధి తల నుండి కాళ్ళ వరకు శరీరంలో ఏ భాగంలోనైనా ఎప్పుడైనా మొదలవుతుంది కానీ చివరి దశ వరకు గుర్తించడం కష్టం గుర్తించిన తర్వాత మానసిక క్షోభకు చికిత్స ఎంతో కష్టం అందుకే తొలిదశలో గుర్తిస్తే ఇతర అవయవాలకు తేలకుండా ముందే జాగ్రత్త పడితే క్యాన్సర్ నయం అవడానికి ఆస్కారం ఉంటుంది అని ,ఐ సి ఎమ్ ఆర్ నివేదిక ప్రకారం గా ఎక్కువగా గొంతు ఊపిరితిత్తులు మూత్రాశయం అన్నావ్ వాహిక కు సంబంధించిన క్యాన్సర్ తో పురుషులు మరియు రొమ్ము అండాశయం గొంతు మెడ క్యాన్సర్లతో స్త్రీలు భారత దేశంలో ప్రతి ఏటా 10 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని వీరిలో మూడవ వంతు మరణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకన్న బాబు , సంజీవ్ , సంతోషా , వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీనియర్ అకౌంటెంట్ (ఫైనాన్స్) గా గ్రామ సెక్రటరీ

**సూర్య,రాయికల్**



మండలం లోని భూపతిపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపెల్లి విజయ్ గ్రూప్-3 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీనియర్ అకౌంటెంట్ (ఫైనాన్స్) గా బాధ్యతలు స్వీకరించనున్నారు.గతంలో గ్రూప్-1లో కేవలం 1 మార్కు తేడాతో,గ్రూప్-2లో 2 మార్కుల తేడాతో అవకాశం చేజారినప్పటికీ నిరుత్సాహపడకుండా, పట్టుదలతో కృషి చేసి ఈ విజయం సాధించారు. ప్రస్తుతం రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న విజయ్ ను గ్రామస్తులు,మిత్రులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



క్షయ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అలర్ట్ ఇండియా వారు ఛాంపియన్ల కోసం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వం చేపడుతున్న టిబి నిర్మూలనా చర్యలు, ప్రతి సెంటర్ సబ్-సెంటర్ స్థాయిలో టిబి లక్షణాలపై అవగాహన కార్యక్రమాల ఆవశ్యకత గురించి టిబి ఛాంపియన్లకు వివరించారు. అలాగే, క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ్ యోజన పథకం క్రింద ప్రభుత్వం అందిస్తున్న నెలకు 500 రూపాయల ను పోషకాహారం నిమిత్తం నేరుగా పేషెంట్ల యొక్క ఖాతాలోకి మార్చడం వంటి ప్రయోజనాల గురించి వివరించారు. కొత్త క్షయ కేసులను తొలివిడతలోనే గుర్తించి వెంటనే చికిత్సలో చేరుస్తున్న ప్రయ త్నాలు గురించి ఛాంపియన్లకు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్ జిల్లా లీడ్ రవి, రిసోర్స్ పర్సన్ దత్తురామ్, ప్రతి సెంటర్ నుండి వైద్య ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరైనది కాదు

**- మాజీ ఎమ్మెల్యే,సీపీఐ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పోరా డి షాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నీరు కార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమని వెంకటరెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అనేక సంవత్సరాలుగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు అభ్యుదయవాదులు ,వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఉపాధి కూలీల పని హక్కును హరించే విధంగా బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది కూలీలు పనులు లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకోలని పరిస్థితుల్లో ఉంటున్నారని నాడు వామపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి 2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వాన్ని అన్ని పక్షాలు ఒప్పించి కూలీలకు పని హక్కును కల్పించడం కోసం మహాత్మా



గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని ఆ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీలు బ్రతుకుతున్నారని, ఆనాడు వంద రోజులు పని కల్పిస్తే 200 రోజుల పని కల్పించాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయని, పని ప్రదేశాల్లో అన్ని రకాల సౌకర్యాలు పనిముట్లు, త్రాగడానికి త్రాగునీరు, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందని, పేద కూలీలకు వరప్రసాదం లాంటి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దానికి ఉదాహరణ మహాత్మా గాంధీ పేరును ఆ పథకానికి తొలగించిందని, పార్లమెంటులో ప్రతిపక్షాల గొంతు నొక్కి బిల్లు పాస్ చేసుకోవడం దుర్మార్గమైన చర్య, దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని అలాంటి గొప్ప వ్యక్తి పేరును ఉపాధి హామీ పథకానికి పెడితే ఆ పేరును తొలగించి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివేకా మిషన్ గ్రామీణ( వి.బి.జి.రామ్ జీ ) పేరు పెట్టి గాంధీని అవమాన పరుస్తున్నారని, మహాత్మా గాంధీ అంటే బిజెపికి ఆర్ఎస్ఎస్ కు ఇష్టం లేదని,ఉపాధి హామీ పథకం కూలీలకు వరప్రసాదం లాంటి పని హక్కును నిర్వీర్యం చేయడానికి బిజెపి కుట్రలు పన్నుతోందని వెంకటరెడ్డి ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై, ఆ చట్టాన్ని,కూలీల హక్కులను కాపాడుకోవడం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా ఈనెల 22న అన్ని జిల్లాల్లో,మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిని విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలతో పాటు ప్రజలు పాల్గొనాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు

## యాప్ ద్వారానే పర్టిలైజర్ సరఫరా అవుతుంది

**- మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**



రైతులకు ఇక నుండి యాప్ ద్వారానే ఫర్టిలైజర్ సరఫరా అవుతుందని,యాప్ రూపొందిం చుకోవాలని మండల వ్యవసాయా ధికారి ఎం. సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద లింగాపూర్ రైతు వేదికలో అనంతారం , రామాజీపేట గ్రామ పంచాయతీల్లో వ్యవసాయ శాఖ ఆఫ్ అగ్రికల్చర్ రూపొందించిన ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ యొక్క విధివిధానాలు, ఈ యాప్ ద్వారా యూరియాను ఎలా బుక్ చేసుకోవాలనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది.అదే విధంగా గాలిపల్లి క్లస్టర్ పరిధిలో రైతులకు రైతువేదిక లో ఏఇఓ అర్చన అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని జ్యోతి , కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి, గన్నరం నర్సయ్య, జంగం శ్రీనివాస్, తదితర రైతులు పాల్గొన్నారు.

## రైతుల తరపునే సెస్

**- పొలం బాటతో సమస్యల పరిష్కారం**

**సూర్య కోనరావుపేట**




రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు పొలాల్లోనే పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సెస్ ఆధ్వర్యం లో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం గా కోనరావుపేట మండలం పల్లిమక్త లో గురువారం నిర్వహి ంచిన కార్యక్రమం రైతుల్లో విశేష స్పందనను పొందింది. సెస్ ఏఈ దివ్య స్వయంగా రైతుల పొలాలను సందర్శించి లూజ్ లైన్లు, విద్యుత్ స్తంభాల కొరత, పంపుసెట్ల సమస్యలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉందా లేదా అన్న అంశంపై రైతుల అభిప్రాయాలను సేకరించడంతో పాటు, విద్యుత్ ఆదా, భద్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాన్స్ఫార్మర్ల వద్ద స్వయంగా మరమ్మతులు చేయరాదని సూచించారు.ఈ పొలం బాట కార్యక్రమం రైతులకు భరోసా కల్పించడంతో పాటు, సెస్–రైతు మధ్య నేరుగా సంబంధాన్ని మరింత బలపరుస్తోం దని రైతులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సెస్ లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ,సెస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ రాష్ట్రంలో రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు.ఎన్నికల్లో బిజెపి బలపరిచిన 32 మంది సర్పంచులు, 30 మంది ఉప సర్పంచులతో పాటు 200 మంది వార్డు మెంబర్లకు రెడ్డి బోయిన గోపి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ గంగిడి మోహన్ రెడ్డి తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, మెరుగు హనుమంత్ గౌడ్, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్య దర్శులు పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బండ మల్లేశం,బర్కం లక్ష్మి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి (అంకిరెడ్డి పల్లె గ్రామ సర్పంచ్), జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, జిల్లా కార్యదర్శి కర్ని హరీష,జిల్లా మహిళా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,వివిధ మండలాల అధ్యక్షులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- సారంగాపూర్ ఎస్సై గీత**

**సూర్య సారంగాపూర్**



యువకులు మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సారంగాపూర్ ఎస్సై పాకాల గీత ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు లక్ష్మీదేవి పల్లి గ్రామంలో యువకులకు మత్తు పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంతం, చుట్టు పక్కల కిరాణా షాపులలో నార్కోటిక్, డాగ్ స్క్వాడ్,బాంబు డిస్పోజల్ టీమ్ లతో తనిఖీ నిర్వహించారు.మత్తు పదార్థాలు వినియోగించిన,అమ్మిన చట్ట రీత్యా నేరమని అన్నారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రిస్తే చర్యలు తీసుకోబడనని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మనోహర్,పోలీసులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నరేందర్ ను సన్మానించిన ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం

**- శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన చింతపూల నరేందర్ ను ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .ప్రజలందరి ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నరేందర్ కు స్వీట్లు తినిపించి శుభాకాం క్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ వారిని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య, ఉపాధ్యాయులు అప్పాల మంజుల,కూన రమ్య,శైలజ, రమ్య, సంధ్య,సమత, జరీనా,రాధిక,సన ఆఫ్రీన్,చాందిని మాలిక్,శిరీష, పాల్గొన్నారు.

## తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు ఎంపిక

**- అధ్యక్షులుగా దామ శ్రీనివాస్ ఏకగ్రీవం**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులుగా దామ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం గ్రామంలో జరిగిన తాపీ కార్మిక సంఘం సమావేశంలో అధ్యక్షుడిగా దామ శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ చెప్పారు.తాపీ కార్మిక సంఘం అభివృద్ధి కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు .నవాబుపేట తాపీ కార్మిక సంఘంలో దాదాపు 100మంది కార్మికులు ఉన్నారని చెప్పారు.ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా ఐక్యతతో అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.తనపై నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులకు అందరికీ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

## బాల్య వివాహాలు జరిగితే 1098 కు కాల్ చేయండి

**-సీడీపీఓ నర్సింగరాణి**

**సూర్య, చొప్పదండి**



ఐ.సి.డి.ఎస్.వారి ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ నిరోధకథ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఆర్నకొండ జడ్పి హై స్కూల్లో శుక్రవారం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో గంగాధర బ్లాక్ సిడిపిఓ నర్సింగరాణి మాట్లాడుతూ బాలిక వివాహ వ్యవస్థను నిర్మూలిం చాలని గ్రామంలో ఎక్కడైనా ఇలాంటివి జరిగినట్లయితే 1098కు లేదా స్థానిక అంగన్వాడీ వర్కర్లకు, పాఠశాల హెచ్ ఎం లకు తెలియజేయాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ కలెక్టర్ చేపడుతున్న స్నేహిత, బాలిక వివాహ నిర్ములన కార్యక్రమాలు విజయవంతం చేయాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్వైజర్ సంతోషిని, డిస్టిక్ కౌన్సిలర్ కవిత దేవి, స్నేహిత చైల్డ్ ఫ్రెండ్లి టీచర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య ఆధ్వర్య ంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రవీందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో ముందుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పని ప్రశాంత్, గౌడ సంఘం అధ్యక్షులు చేపూరి మొగిలి, వార్డు మెంబర్స్ నరకుడు రమేష్, గెల్లు అశోక్, విద్యార్థి నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్, రాపర్తి అరవింద్ గౌడ్, గజ్జెల శ్రీకాంత్, నందిపాట రమేష్, మహేందర్, శ్రీనివాస్, అభిలాష్ పాల్గొన్నారు.

## కోతుల నుండి రక్షించండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమౌతుంది.ప్రైవేట్ పాఠశాలల్లోకి చొరబడ్డ కోతులు విద్యార్థుల పుస్తకాలను చింపేసి వస్తువుల ను చిందరవంతర పడేశాయి.దీంతో స్కూలుకు సెలవు ప్రకటించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఒకవైపు కుక్కలు మరోవైపు కోతులు స్వైర విహారం చేస్తున్నాయి.గుంపులు గుంపులుగా కోతులు ఇండ్లలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండగా నిన్నటి రోజు రాత్రి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ చైతన్య భారతి స్కూల్లోకి కోతులు చొరబడి బీభత్సం సృష్టించాయి.

# యాసంగికి రైతన్నకు తప్పని యూరియా తిప్పలు.

## - యూరియా కొరకు రైతుల అవస్థలు

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు శుక్రవారం ఉదయం యూరియా కోసం రైతులు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. అటు ఖరీఫ్ లోనూ ఇటు రబీ సీజన్లోనూ యూరియా కోసం రైతుల వెతలు తప్పడం లేదంటూ పలువురు రైతులు వాపోతున్నారు. రబీ సీజన్ ప్రారంభమై పొలాలు పచ్చగా కళకళలాడుతున్న వేళ రైతన్నను యూరియా సమస్య వెంటాడుతోంది. ప్రతి ఏటా ఖరీఫ్కే పరిమితమయ్యే యూరియా కొరత ఈసారి రబీ సీజన్లోనూ తీవ్రంగా కనిపిస్తోంది. సరైన సమయంలో ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల పెరుగుదల కీలక దశలో ఉండగా యూరియా లభ్యత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సహకార సంఘాలు, మార్కెటింగ్ యార్డులు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల స్టాక్





అయిపోయిందని చెప్పగా, మరికొన్ని చోట్ల పరిమితంగా మాత్రమే సరఫరా చేస్తున్నారు. యూరియా కొరతను అవకాశంగా మలుచుకుంటున్న కొందరు అక్రమ వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా బ్లాక్లో విక్రయాలు జరగడం రైతన్నపై అదనపు భారం మోపుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ అధికారులు మాత్రం జిల్లాలకు అవసరమైన యూరియా నిల్వలు ఉన్నాయని, దశలవారీగా సరఫరా జరుగుతోందని చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని రైతులు అంటున్నారు. డిమాండ్కు తగినట్లుగా సరఫరా లేకపోవడమే అసలు సమస్యగా పేర్కొంటున్నారు. పంట పెట్టుబడులు పెరిగి, ప్రకృతి అనిశ్చితులతో ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతన్నకు యూరియా కొరత మరింత కష్టాలను తెచ్చిపెడుతోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రబీ సీజన్లోనూ యూరియా తిప్పలు తప్పకపోవడం వ్యవసాయ రంగంలో ఉన్న వ్యవస్థాపక లోపాలకు అద్దం పడుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సమన్వయంతో చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతన్నలు, ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## వకుళాభరణాన్ని సన్మానించిన కేంద్ర మంత్రులు

**సూర్య, హుజురాబాద్**



జీఎస్టీ సంస్కరణల పై గ్రంథాన్ని రచించిన బిసి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావును శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపి డాక్టర్ లక్ష్మణ్ లు సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో, సామాజిక న్యాయ దృష్టి కోణంతో డాక్టర్ కృష్ణమోహన్ రావు గ్రంథాన్ని రచించగా ఇటీవల న్యూఢిల్లీలో గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనిక దృష్టికి నిదర్శనం అని అన్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయ దృష్టితో డా. వకుళాభరణం రచించిన ఈ గ్రంథం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ గ్రంథం అనేక కోణాల్లో జీఎస్టీ సంస్కరణల ఆకాంక్షను నిబద్ధతతో చర్చించిందని వారన్నారు. ఈ సంస్కరణలు కేవలం పన్ను తగ్గింపులకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో ఎంతగా ఉపయుక్తమో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు లోతైన అధ్యయనంతో స్పష్టంగా విశ్లేషించి రచించారని అన్నారు. ఇలాంటి రచనలు మరింతగా రావాల్సిన అవసరం ఎంతో ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ రావును కేంద్ర మంత్రులు ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### - బీజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణా రెడ్డి

**సూర్య, చొప్పదండి**

ప్రభుత్వ ఆసుపత్రులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి కోరారు. చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన న్యాయవాది, రచయిత గసికంటి సోనియా గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రసవించి బాబు కు జన్మనిచారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవించి సోనియా ఆదర్శంగా నిలిచారని అభినందిస్తూ సోనియాతో పాటు డాక్టర్ అరుణ, వైద్య సిబ్బంది కి శాలువా తో సత్కరించారు. గత 6ఏళ్లలో చొప్పదండి, కరీంనగర్, హుజురాబాద్ సహా జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సి ఎస్ ఆర్ నిధులు ద్వారా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 15 కోట్ల తో వివిధ పరికరాలను అందచేశారని కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ, బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, ఆసుపత్రి సిబ్బంది శోభ, రమ్య శ్రీ, రాజేశ్వరి, శారద, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహనలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ ఎంపికలు జరిగాయి. మార్చ్ 17 నుండి 21 వరకు విఐటి, వెల్లూర్ లొ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్ మాట్లాడుతూ అంతర విశ్వవిద్యాలయ పోటీలు ప్రతిష్టాత్మకమైనవని, వీటిలో బహుమతులు గెలుచుకుంటే పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయని విశ్వవిద్యాలయ పరిధిలోని క్రీడాకారులు తమ శక్తి మేరకు శ్రమించి పోటీలలో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయానికి పేరును తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.కృష్ణకుమార్, పిడి విజయకుమార్, డా. మనోజ్ కుమార్ వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు హ్యాండ్ బాల్ కోచ్ లు వెంకటేష్, శ్రీనాథ్, అమరేందర్ వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

### - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### - ఏ ఎం ఓ డా. పి ఎం షేక్

**సూర్య - పెద్దపల్లి రూరల్**





విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఏ ఎం ఓ డా. పి ఎం షేక్ అన్నారు. మండలంలోని అప్పన్నపేట పాఠశాలలో పిఎంసి స్పోర్ట్స్ అండ్ అన్వేల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలంగా ఉంటారని అన్నారు. అప్పన్నపేట పాఠశాల నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను, మార్చి ఫస్ట్ అద్భుతంగా చేశారని విద్యార్థులును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ పురుషోత్తం, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్, కనకయ్య, లింగం శ్రీనివాస్, వాసంతి, సి ఆర్ పి తిరుపతి, వాసంతి, సోనీ, పద్మ, అనూష, అన్వేష్, అనిల్ లు ఉన్నారు.

## చేపల వలల్లో చిక్కుకొని మత్స్య కార్మికుడు మృతి

**సూర్య మల్యాల**



చేపలు పట్టడానికి కెళ్ళిన ప్రమాదవశాత్తు వలల్లో చిక్కుకపోయి మత్స్య కార్మికుడు మృతి చెందినట్టు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన దువ్వాక నర్సయ్య(55) అనే మత్స్య కార్మికుడు చేపలు పట్టడానికి గురువారం రామన్నపేట గ్రామ శివారులోగల ఎస్సారె-స్పీవరద కాలువలో వెళ్లారు ప్రమాదవశాత్తు చేపల వలల్లో చిక్కుకొని నీటిలో మునిగి మృతి చెందాడు మృతుడి కొడుకు దువ్వాక నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు పడుతున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

## వీణవంక మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, వీణవంక**

ఈనెల 20వ తేది శనివారం వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ లలో ప్రతి నెల చేయు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి 11.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కాగా వీణవంక, నర్సింగాపూర్, లక్ష్మక్క పల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాముల పేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, బేతిగల్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా బేతిగల్, వల్భాపూర్ గ్రామాలలో సాయంత్రం 3 నుండి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని తెలిపారు.

## తాజా మాజీ జెడ్పిటిసి పొనుగోటి ప్రశాంతి కృష్ణారావు ని కలిసిన వార్డ్ సభ్యులు దొనకొండ రోజా రమేష్

**సూర్య మల్యాల**



రెండవ విడత ఎన్నికల భాగంగా మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో 9వ వార్డులో దొనకొండ రోజా రమేష్ గెలుపొందారు ఈ సందర్భంగా వారు శుక్రవారం కొడిమ్యాల మండలం హిమ్మత్రాపేట గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి పొనుగోటి ప్రశాంతి కృష్ణరావును తన నివాసంలో శుక్రవారం కలిశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ప్రశాంతి కృష్ణరావు వార్డ్ సభ్యులు దొనకొండ రోజా రమేష్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## ఆర్థిక సాయం

**సూర్య ధర్మపురి:**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకునికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ వాడకు చెందిన రాజేందర్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా 20 వేల రూపాయల నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, నాయకుల ద్వారా రాజేందర్ కుటుంబ సభ్యులకు అందజేసారు.

# రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటాలి

## - బిఆర్ఎస్ పార్టీ వేముల వాడ నియోజక వర్గ ఇంచార్జి చలిమేడ

**సూర్య, కథలాపూర్**



రాబోవు ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చలిమేడ లక్ష్మి నరసింహా రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. సర్పంచి ఎన్నికలలో ప్రజలు మరోసారి గులాబీ పార్టీ కి పట్టం కట్టారని,రాబోవు జెడ్ పిటీసీ, ఎం పి టి సి ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెల్లాలని కార్యకర్తలకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచి, వార్డు సభ్యులకు శు భాకాంక్షలు తెలిపి ప్రజలకు సుపరిపాలన అందించాలని, ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటు వేశారని వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాప్రతినిధిగా ముందుండాలని అన్నారు. విడిపోయిన సర్పంచులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా రాబోవు ఎన్నికలకు మరింత శక్తివంతంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కోరారు. మీకు, పార్టీ కార్యకర్తలకు అండగా నేనున్నానని హామి ఇచ్చారు. లిబి ఆర్ ఎస్ పార్టీ లో పలువురు చేరికలి మండలం లోని తాండ్రియాల గ్రామ సర్పంచి గా పోటీ చేసి ఓడిపోయిన గడ్డం ప్రతపరెడ్డి,అనూష లకు బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి లక్ష్మి నరసింహా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**- మాజీ సర్పంచి కి పరామర్శ**

గంబీర్ పూర్ మాజీ సర్పంచు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోతు రాజ శేఖర్ ను బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి లక్ష్మి నరసింహా రావు పరామర్శించారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికలలో విడిపోగా ఆయన అక్క కొక్కుల మమత గుండెపోటు గురై మరణించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భూమ రెడ్డి,సర్పంచులు వేముల గంగరాజం,సంబ నవీన్, రామిళ్ళ రమేష్,మామిడి పెల్లి రవి, చీటి విద్యాసాగర్ రావు, గొప్పు శ్రీనివాస్, శ్రీరాముల ప్రకాశ్ , దోప్పల జలంధర్, మహిళా నాయకురాలు స్వప్న,కిరణ్,పానుగంటి భూమగంగారం, ఎజిబి మహేందర్, మేడిపల్లి సాయి రెడ్డి, ఎం డి రఫీ, జిల్లా వేణు తదితరులు ఉన్నారు.

# నా ఎదుగుదలను చూసి ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు ఆంకారపు మహేష్

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకారపు మహేష్ మాట్లాడుతూ ప్రజా తీర్పుతో ఓడిపోయిన మాజీ సర్పంచ్ తనపై వ్యక్తిగతంగా చేసిన అనుభవ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానీ తంగళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆరు లక్షలు చందా రాస్తే శిలాఫలకాన్ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు.సర్పంచ్ గా వచ్చింది సేవ చేయడానికి అని చెప్పుకునే అతను కరోనా సమయంలో మానవతా దృక్పథంతో మేము సేవ చేస్తే విమర్శలు చేసింది నిజం కాదా అన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి దృష్ట్యా ఇందిరానగర్ కాలనీవాసులు సర్పంచ్ హోదాలో ఉన్న మిమ్మల్ని అడిగితే నాకుమీరు ఓట్లు వేశారంటే అంటూ మహిళలను కించపరిచింది మర్చిపోయారా అని పేర్కొన్నారు. రామాలయం గుడి నిర్మాణానికి సహకరించింది,మార్కండేయ ఆలయానికి గేట్లు పెట్టిన దాతలు మా తండ్రులు, తాతలేనని చెప్పారు. ఈ విషయం గ్రామ పెద్దలందరికీ తెలుసునన్నారు.ప్రతి ఏడు దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని దీన్ని కూడా రాజకీయంగా వాడుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నావ న్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సహకరిస్తారని మొసలి కన్నీరు కారుస్తున్న ఆయన గత పాల పాలకవర్గ వార్డు సభ్యులను నీతాతి నిచంగా మాట్లాడిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయన్నారు. అవసరమైనప్పుడు అన్ని బయటపెడతానని అన్నారు.రాజకీయంగా నా ఎదుగుదల చూసి ఓర్వలేక చేసిన అసత్య ఆరోపనలను ప్రజాక్షేత్రంలో నిరూపించాలని సవాల్ విసిరారు. దోపిడీ పాలనను అంతమొందించి ప్రజాపాలనవైపు గ్రామ ప్రజలు మొగ్గ చూపారని అన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండపడ్డారు.రావణ పీడ వదిలిందని ఇక లక్ష్మీరాజ్యమే తంగళ్ళపల్లి ప్రజలు మునుముందు చూస్తారని జోష్యం చెప్పారు.పసలేని విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో చుక్క శేఖర్,ఎగుర్ల ప్రశాంత్,అభి,సాయి కృష్ణ,పయ్యావుల శ్రీనివాస్,అభినయ్,మనీ,స్వామి పాల్గొన్నారు.

# కొత్తగట్టులో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామ అంగన్ వాడీ సెంటర్లో శు క్రవారం బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. మహిళలు తమ సమస్యలను ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. అనంతరం ఇంచార్జీ సిడిపిఓ వెంకట లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, పోషణ అభియాన్ ప్రతినిధి ప్రణీత, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.





# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల విజేతలకు అభినందన సభ

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిపూర్ ఉపసర్పంచ్గా గెలుపొందిన మూగల సంజీవ చారి, మైతాపూర్ వార్డ్ మెంబర్గా ఎన్నికైన తోగిటి నవీన్లను ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వర్ణకార సంఘానికి చెందిన సభ్యులు విజయం సాధించడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతి, మండల స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పొలాస చారి, ఉపాధ్యక్షులు బ్రహ్మచారి, బులియన్ ప్రధాన కార్యదర్శి తోగిటి ప్రసాద్, బులియన్ కోశాధికారి శ్రీరాముల గంగాధర్తో పాటు మండల స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీలు మారకుంటే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకండి

## - పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సవాల్

## - బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**



బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్ లోకి చేరిన పది మంది ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో చేరలేదని ప్రగల్బాలు పలుకుతున్నారని, నిజంగా ఎమ్మెల్యేలు పార్టీ మారకుంటే ఈనెల 21న జరిగే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ సవాల్ విసిరారు. శుక్రవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ గెలిపించిన ప్రజలను మోసం చేస్తూ పార్టీ మారి ఇప్పుడు చర్యలు తీసుకునే సమయానికి తాము పార్టీలు మారలేదంటూ దొంగ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నిజంగా పార్టీ మారితే దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల పదవులు పొంది కష్టకాలంలో పార్టీని వదిలి పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని చెప్పడంలో నిజాయితీ ఉంటే తప్పక బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఒకవేళ హాజరు కాకపోతే వారు పార్టీ మారిన ప్రజా ప్రతినిధులుగా మిగిలిపోతారని అన్నారు. పార్టీ మారిన ప్రజాప్రతినిధులు ప్రజల ముందు దోషులుగా నిలబడతారని, భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం కూడా ప్రజలు చెబుతారని అన్నారు.

# పురగిరి క్షత్రియ పెరిక రాష్ట్ర కార్యవర్గంలో నరెడ్ల శ్రీనివాస్ బత్తుల రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పురగిరి క్షత్రియ పెరిక కుల రాష్ట్ర కార్యవర్గంలో రామగిరి మండలానికి అధిక ప్రాధాన్యత లభించింది. మండలానికి గత 15 సంవత్సరాలుగా పురగిరి క్షత్రియ పెరిక సంఘానికి చేసిన సేవలకు గుర్తించి తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన బత్తుల రమేష్, నరెడ్ల శ్రీనివాస్ లను శుక్రవారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కరుసు ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు యర్రం శెట్టి ముత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేయడం జరిగింది. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుల అభివృద్ధికి విశేష కృషి చేస్తానని బత్తుల రమేష్, నారెడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన శ్రీనివాస్ రమేష్ లను రామగిరి మండల క్షత్రియ పెరిక కుల సంఘ అధ్యక్షుడు ఉగ్గే కుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, కోశాధికారి కందుల సదయ సభ్యులు బుద్ధి ఉదయ్, దుండి రాజేందర్ , కోటే భీమయ్య సందేలా కుమార్, చింతం మహేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

# రాబోయే ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## - బిసి జేఏసి డిమాండ్

**సూర్య, హుజురాబాద్**



రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలని హుజురాబాద్ బిసి జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు హుజురాబాద్ లో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకొని 9వ షెడ్యూల్ లో పొందుపరచి బిసి బిల్లును అమలు చేసిన తర్వాతనే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బిసిలు తమ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో, చట్టసభలలో రిజర్వేషన్లు పొందవలసిన అవసరాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు బిసి జేఏసి ఆధ్వర్యంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందెల వెంకన్న, నాయకులు ఆలేటి రవీందర్, సబ్బని రాజేందర్, చిలుకమారి శ్రీనివాస్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పకాయల సాగర్, దాసరి మల్లేశం, పరాంకుశం సనత్ కుమార్, మామునూరి ప్రవీణ్, కొండపర్తి సాయి, ఏ. సదానందం, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.